మళ్లీ ముకేశే రారాజు

95 బిలియన్ డాలర్ల సంపదతో దేశీయ శ్రీమంతుడు • ఫోర్బ్స్ మ్యాగజైన్ తాజా నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 7: దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీ హవా కొనసాగుతున్నది. దేశీయ శ్రీమంతుల జాబితాలో ముకేశ్ అంబానీ తన తొలిస్థానాన్ని పదిలం చేసుకున్నారు. 2025కిగాను ఫోర్బ్స్ మ్యాగ్యజైన్ విడుదల చేసిన జాబితాలో 95.4 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపదతో తొలి స్థానంలో నిలిచారని పేర్కొంది. ఆ తర్వాతి స్థానంలో 62.3 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ నిలువగా, 42.1 బిలియన్ డాలర్ల సంపదతో శివ్ నాడర్ మూడో స్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది బిలియనీర్లు ఉన్న దేశాల్లో మూడో స్థానంలో ఉన్న భారత్‌లో ప్రతియేటా వీరి సంఖ్య పెరుగుతున్నట్లు విశ్లేషించింది. దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుండటం ఇందుకు కారణమని తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో 271 మంది బిలియనీర్లు ఉండగా, వీరిలో 84 మంది కొత్తగా చేరారు. తొలి పదిమంది జాబితాలో కేవలం ఒకే ఒక్కరు మహిళ సావిత్రి జిందాల్ స్థానం దక్కించుకున్నారు.

- 2024లో ప్రపంచవ్యాప్తంగా టాప్-50 సంపన్నవర్గాలు ఉన్న నగరాల జాబితాలో ముంబై, ఢిల్లీకి చోటు లభించింది.
- ఆసియాలో సంపన్నవర్గాల రాజధానిగా వెలుగొందుతున్న బీజింగ్‌ను ముంబై అధిగమించింది.
- గతేడాదిలో 100 మంది బిలియనీర్ల సంపద 300 బిలియన్ డాలర్ల నుంచి 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది.
- దేశీయ రిటైల్ కింగ్ డీమార్ట్ యజమాని రాధాకిషన్ దమాని 31.5 బిలియన్ డాలర్లతో టాప్-10 జాబితాలో చోటు సంపాదించుకున్నారు.

టాప్-10 దేశీయ శ్రీమంతులు

దేశీయ ర్యాంక్	వరల్డ్ ర్యాంక్	పేరు	నికర సంపద (బిలియన్ డాలర్లలో)
1	18	ముకేశ్ అంబానీ	95.4
2	25	గౌతమ్ అదానీ	62.3
3	37	శివ్ నాడర్	42.1
4	41	సావిత్రి జిందాల్(ఫ్యామ్లీ)	38.5
5	59	దిలీప్ సంఘ్వీ	29.8
6	89	సైరస్ పునావాలా	22.2
7	92	కుమార్ బిర్లా	21.4
8	106	కుషాల్ పాల్ సింగ్	18.1
9	108	రవి జైపూరియా	17.9
10	129	రాధాకిషన్ దమాని	15.8

మైక్రోసాఫ్ట్ 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి

- 2030 నాటికి కోటి మందికి ఏఐలో శిక్షణ
- కంపెనీ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల వెల్లడి

బెంగళూరు, జనవరి 7: మైక్రోసాఫ్ట్..భారత్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సును విస్తరించడానికి 3 బిలియన్ డాలర్లు(రూ.25 వేల కోట్లకు పైగా) పెట్టుబడులు పెట్టబోతున్నట్లు కంపెనీ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల ప్రకటించారు. అలాగే 2030 నాటికి కోటి మందికి కృత్రిమ మేధస్సుపై శిక్షణ ఇవ్వనున్నట్లు బెంగళూరులో జరుగుతున్న కార్యక్రమంలో వెల్లడించారు. ఈ భారీ పెట్టుబడులతో ఏఐ ఆవిష్కరణలకు మరింత ఊతమివ్వనున్నదన్న ఆయన..ఎప్పటిలోగా పెట్టుబడులు పెడుతారనే విషయాన్ని స్పష్టంచేయలేదు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్..అజూరు బ్రాండ్‌తో క్లౌడ్ కంప్యూటింగ్ సేవలు అందిస్తున్నది. భారత్‌లో భవిష్యత్తులో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఉంటుందని, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి యువత సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నదన్నారు. దేశవ్యాప్తంగా వరల్డ్‌క్లాస్ ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయడానికి సంస్థ సిద్ధంగా ఉన్నదని, దీంతో పరిశోధన రంగం పూర్తిగా మారిపోతున్నదని చెప్పారు.



17 నుంచి ఆటో పండుగ

న్యూఢిల్లీ, జనవరి 7: వాహన పండుగ మళ్లీ వచ్చేసింది. ప్రతియేడాది ఢిల్లీ వేదికగా జరిగే ఈ వేడుక ఈసారి ఈ నెల 17 నుంచి 22 వరకు ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో భాగంగా జరుగుతున్న ఈ ఆటో ఎక్స్‌పోలో పలు ఆటోమొబైల్ సంస్థలు 40కి పైగా నూతన వాహనాలను విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ విమల్ ఆనంద్ తెలిపారు. ఈసారి భారత్ మండపంతోపాటు యశోభూమి(ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్-ద్వార్కా), ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్, గ్రేటర్ నోయిడాలో జరుగుతున్నట్లు చెప్పారు. ఈసారి జరుగుతున్న ఆటో షోలో బ్యాటరీలు, టైర్లు కూడా ప్రదర్శించనున్నారు.

వరుస పతనాలకు బ్రేక్

ముంబై, జనవరి 7: దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనాలకు బ్రేక్‌పడింది. బ్లూచిప్ సంస్థల షేర్లు కదంతొక్కడంతో వరుసగా రెండు రోజులుగా భారీగా నష్టపోయిన సూచీలు తిరిగి కోలుకున్నాయి. ఐటీ రంగ షేర్లు నష్టపోయినప్పటికీ అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు లాభాల్లోకి రావడానికి దోహదపడ్డాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 234.12 పాయింట్లు ఎగబాకి 78,199.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 91.85 పాయింట్లు అందుకొని 23,707.90 పాయింట్ల వద్ద స్థిరపడింది.

జీడీపీ 6.4 శాతమే!

2024-25లో అంచనాలను విడుదల చేసిన కేంద్రప్రభుత్వం

గత నాలుగేండ్లలో ఇదే కనిష్ఠ స్థాయి..

న్యూఢిల్లీ, జనవరి 7: దేశ ఆర్థిక రంగానికి బీటలుపడుతున్నాయా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని భారతేనని నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న ప్రచారం అంతావుత్తదేనని తేలిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు 6.4 శాతానికి పరిమితం కానున్నదని స్వయంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. కరోనా తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి వృద్ధిరేటు కానున్నదని అంచనా. తయారీ, సేవల రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడం వల్లనే వృద్ధి మందగిస్తున్నదని నివేదికలో వెల్లడించింది. కరోనా దెబ్బకు 2020-21లో దేశ వృద్ధిరేటు మైనస్ 5.8 శాతంగా నమోదైన విషయం తెలిసిందే.

ముందస్తు అంచనా ఇదే తొలిసారి..

దేశ వృద్ధిరేటు అంచనాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. గతంలో ఎప్పుడూ ముందస్తు అంచనాలను విడుదల చేయలేదు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వు బ్యాంక్ అంచనావేసిన 6.6 శాతం కంటే ఇది తక్కువగా ఉన్నది. అలాగే ఆర్థిక మంత్రిత్వశాఖ కూడా 6.5 శాతం నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనాను వెల్లడించాయి. వచ్చే నెల 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్ కంటే ముందు విడుదలైన ఈ ముందస్తు జీడీపీ అంచనాలు ఉపయోగపడనున్నాయి. తయారీ రంగ వృద్ధి 9.9 శాతం నుంచి 5.3 శాతానికి పడిపోనున్నదని ఈ అంచనాల్లో పేర్కొంది. అలాగే ట్రేడ్, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ రంగాలు కలుపుకొని 5.8 శాతం వృద్ధిని సాధించనున్నాయని వెల్లడించింది. మరోవైపు, వ్యవసాయ రంగం 3.8 శాతం వృద్ధిని నమోదు చేసుకోనున్నదని అంచనా. దేశ జీడీపీ 2024-25లో రూ.324.11 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. 2023-24లో రూ.295.36 లక్షల కోట్లుగా ఉన్నది.



సంవత్సరం	వృద్ధిరేటు(శాతంలో)
2020-21	-5.8
2021-22	9.7
2022-23	7
2023-24	8.2

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆశించిన స్థాయిలో నమోదు చేసుకోనున్న వృద్ధి.. వచ్చే ఏడాది మాత్రం అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నాయి.

- అదితి నాయర్, ఇక్రా చీఫ్ ఎకనమిస్ట్

మహీంద్రా ఈవీ వచ్చేసింది

గరిష్ఠ ధర రూ.30.50 లక్షలు

ముంబై, జనవరి 7: మహీంద్రా అండ్ మహీంద్రా.. మార్కెట్లోకి సరికొత్త ఈవీలను పరిచయం చేసింది. వీటిలో బీఈ6, ఎక్స్‌వీ 9ఈ పేర్లతో విడుదల చేసిన ఈ కార్లు రూ.18.9 లక్షల నుంచి రూ.30.5 లక్షల గరిష్ఠ స్థాయిలో లభించనున్నాయి. వీటిలో బీఈ6 సింగిల్ చార్జింగ్‌తో 682 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, ఎక్స్‌ఈవీ 9ఈ ఫీచర్ కలిగిన మాడల్ 656 కిలోమీటర్లు ప్రయాణించనున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. భద్రత ప్రమాణాలు మెరుగుపరచడంలో భాగంగా ఈ కారులో తొమ్మిది ఎయిర్‌బ్యాగ్‌లు 12.3 ఇంచుల టచ్‌స్క్రీన్ వంటి అధునాతన ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. 175 కిలోవాట్ల డీసీ ఫాస్ట్ చార్జింగ్‌తో కేవలం 20 నిమిషాల్లోనే 80 శాతం బ్యాటరీ రీచార్జికానున్నది. బీవైడీ ఆటో 3, టాటా హారియర్ ఈవీ, టాటా సఫారీ ఈవీలకు పోటీగా సంస్థ ఈ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.

ఎంజీ విండ్సార్ ధర పెంపు

హైదరాబాద్, జనవరి 7: ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ ఎంజీ తన ఈవీ మాడల్ విండ్సార్ ధరను పెంచింది. మూడు రకాల్లో లభించనున్న ఈ మాడల్ ధరను రూ.50 వేలు పెంచుతూ మంగళవారం నిర్ణయం తీసుకున్నది. దీంతో ఈ కారు ధర రూ.13.99 లక్షల నుంచి రూ.15.99 లక్షల మధ్యలోకి చేరుకున్నది. అంతకుముందు ఇది రూ.13.49 లక్షల నుంచి రూ.15.49 లక్షల మధ్యలో లభించేది.

SUPER HIT.. 2వ వారం

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,6.30PM
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.00,6.00
తాక్బ్యారి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.25,8.20PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 4.55PM
PVR గలేరియా - పంజాగుట్ట 4.40PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 4.45PM
టిఎన్ఆర్ - కొంపల్లి 4.55M
ఎఎంఆర్ - మౌలాలి 12.00,2.30PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 7.30PM
స్కైమాల్ - సనత్‌నగర్ 12.30PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 4.00PM
AMB గచ్చిబౌలి 10.15,1.15,7.40,10.30
ఎఎఎ - అమీర్‌పేట్ 1.05,4.35,10.15
లక్ష్మీకళ - మూసాపేట్ 9.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 7.20PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.20,4.25,7.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30,7.25,10.30PM
ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,7.25PM
సినీప్లానెట్ - కొంపల్లి 10.25PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.00PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.30PM
జెపి ఎ/సి - చందానగర్ 10.20,7.30PM
GLOBAL CINEMAS

దళితులపై వివక్ష సిగ్గుచేటు

- సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ అజీజ్ పాషా
- ముగిసిన ఏఐడీఆర్ఎం జాతీయ మహాసభలు

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ): దేశానికి స్వాతంత్య్రం సిద్ధించి 78 ఏండ్లు గడుస్తున్నా దళితులు నేటికీ వివక్షకు గురవుతున్నారని, ఇది సమాజం సిగ్గుపడాల్సిన విషయమని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించిన ఏఐఆర్‌డీ ఎం 2వ జాతీయ మాహాసభల ముగింపు కార్యక్రమంలో అజీజ్ పాషా మాట్లాడుతూ.. అత్యాచారాల నిరోధక, అంటరానితనం నిర్మూలన లాంటి చట్టాలు వచ్చినప్పటికీ దేశవ్యాప్తంగా దళితులపై దాడులు కొసాగుతూనే ఉన్నాయని వాపోయారు. ఏఐడీఆర్ఎం జాతీయ అధ్యక్షుడు రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐడీఆర్ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి వీ ఎస్ నిర్మల్‌కుమార్, జాతీయ నాయకులు ఎం బాలనరసింహ, కే ఏసురత్నం, మరుపాక అనిల్‌కుమార్, దేవికుమారి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి 16 వరకు 'ఇంటర్' సెలవులు

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ) : సంక్రాంతి పండుగ సందర్భంగా జూనియర్ కాలేజీలకు ఈ నెల 11 నుంచి 16 వరకు సెలవులిచ్చారు. కాలేజీలు తిరిగి ఈ నెల 17న పునఃప్రారంభమవుతాయని ఇంటర్‌బోర్డు కార్యదర్శి క్రిష్ణ ఆదిత్య ప్రకటనలో తెలిపారు. సెలవుల్లో తరగతులు నిర్వహించొద్దని, నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్రంలో 2 ట్రాన్స్‌కో స్టోర్స్

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ) : విద్యుత్తు పరికరాలు, సామగ్రిని త్వరగా చేరవేసేందుకు రాష్ట్రంలో రెండు ట్రాన్స్‌కో మెటీరియల్ స్టోర్స్‌ను ఏర్పాటు చేయాలని ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ట్రాన్స్‌కో సెంట్రల్ స్టోర్ ఉండగా, మరో రెండు స్టోర్స్‌ను ఏర్పాటుచేయాలని సూచించారు. విద్యుత్తుశాఖ వేసవి యాక్షన్ ప్లాన్‌పై మంగళవారం సుల్తానియా విద్యుత్తు సౌధలో సమీక్షించారు. విద్యుత్తు డిమాండ్‌ను అధిగమించేందుకు చేపడుతున్న చర్యలపై సమీక్షించారు.

ప్రముఖ చిత్రకారుడు

జగదీశ్ మిట్టల్ కన్నుమూత

- కళారంగానికి విశేష సేవలు అందించిన హైదరాబాదీ
- భార్య కమలతో కలిసి ఆర్ట్స్ మ్యూజియం ఏర్పాటు
- కళారంగానికి తీరని లోటు అని ఆత్మీయుల నివాళులు



చిక్కడపల్లి, జనవరి 7: ప్రముఖ చిత్రకారుడు జగదీశ్ మిట్టల్(100) మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. దోమలగూడ గగన్‌మహల్‌లోని ఆయన నివాసం వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. సెప్టెంబర్‌లోనే మిట్టల్ 100వ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. జగదీశ్ మిట్టల్ 1925 సెప్టెంబర్ 16న ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో జన్మించారు. కళాభవన్, విశ్వభారతి, శాంతినికేతన్ నుంచి ఫైన్‌అర్ట్స్‌లో డిప్లొమా పూర్తి చేశారు. చిత్రకారుడు, కళా చరిత్రకారుడిగా గుర్తింపు పొందారు. 1953లో హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఆయన ఎంతో మంది చిత్రకారులకు ప్రోత్సహించారు. దక్కనీ పెయింటింగ్‌తో పాటు పలు పుస్తకాలు రాశారు. హిందీ మాస పత్రిక కల్పనకు ఆర్ట్ ఎడిటర్‌గా పనిచేశారు. భారత్‌లోని పలు మ్యూజియంలు, విశ్వవిద్యాలయాల్లో, న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియంలో ఆఫ్ ఆర్ట్స్‌లో భారతీయ పెయింటింగ్‌లు, భారతీయ హస్తకళలు, జానపదపై ఉపన్యాసాలు ఇచ్చారు. భారతీయ కళపై జరిగిన చాలా సెమినార్లలో పాల్గొన్నారు. కళారంగంలో ఆయన సేవలకు 1990లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. అగర్వాల్ సమాజ్ కళారత్న పురస్కారం, సనాతనధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారం, యుద్‌వీర్ అవార్డు, ఏపీ ప్రభుత్వం 2006లో జీవితకాల సాఫల్య పురస్కారం ప్రదానం చేశాయి.

మిట్టల్ మరణం తీరని లోటు: నర్సింగరావు

హైదరాబాద్ సిటీబ్యూరో: ఎందరో కళాకారులకు మార్గదర్శకుడిగా ఉంటూ స్ఫూర్తి నింపిన జగదీశ్ మిట్టల్ ఇక లేరనే వార్తను కళాలోకం జీర్ణించుకలేకపోతున్నదని సినీదర్శకుడు బీ నర్సింగరావు తెలిపారు. ఆయన మరణం తీరని లోటని చెప్పారు. జగదీశ్ మిట్టల్ సహచరిణి కమలా మిట్టల్‌తో కలిసి దేశీయ కళా సంపదను సేకరించడంలో అపూర్వ కృషి చేశారని, దశాబ్దం క్రితం ఆమె తుది శ్వాస విడిచారని గుర్తుచేసుకున్నారు. జగదీశ్ అండ్ కమలా మిట్టల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్‌లో 2 వేల కళా ఖండాలను భద్రపరిచారని తెలిపారు. ఇది భారతదేశ చరిత్ర, సంస్కృతి పట్ల వారి అభిరుచి, కృషికి ప్రతీకగా నిలిచిందని, హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిందని కొనియాడారు. జగదీశ్‌మిట్టల్ మరణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రముఖ చిత్రకారుడు ఏలె లక్ష్మణ్ సంతాపం తెలిపారు. భారతీయకళ, వారసత్వాన్ని సంరక్షించడం, ప్రోత్సహించడంలో ఆయన అపారమైన కృషి ఎప్పటికీ నిలిచిపోతుందని ఏలె లక్ష్మణ్ తెలిపారు. 1976లో హైదరాబాద్‌లో మిట్టల్ దంపతులు ప్రారంభించిన జగదీశ్ అండ్ కమలా మిట్టల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్ ద్వారా వారు అందించిన వారసత్వం స్ఫూర్తిగా నిలుస్తున్నదని వెల్లడించారు.

ఎప్‘సెట్ట’య్యేనా..?

- అటు నీట్, ఇటు జేఈఈ పరీక్షలు
- దొరకని ఎప్‌సెట్ ఆన్‌లైన్ స్లాట్స్
- స్థానికతపై తేల్చని సర్కారు
- నోటిఫికేషన్ ఆలస్యమయ్యే చాన్స్

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎప్‌సెట్ ఎంట్రెన్స్‌టెస్ట్‌కు తేదీలు సెట్ కావడం లేదు. జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్, జేఈఈ పరీక్షలు ఈ పరీక్ష నిర్వహణకు అడ్డంకిగా మారాయి. ఆన్‌లైన్ స్లాట్స్ దొరక్కపోవడంతో పరీక్షాతేదీలపై స్పష్టత కొరవడింది. మొత్తంగా జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ మధ్య కొన్ని తేదీలుండగా, ఈ తేదీల్లో ఎప్‌సెట్‌ను నిర్వహించాలన్న ఆలోచనలో అధికారులున్నారు. ఈ సారి ఎప్‌సెట్ పరీక్షలకు నీట్ పరీక్షలు అడ్డంకిగా మారాయి. నీట్ పరీక్షలను ఇది వరకు ఆఫ్‌లైన్‌లో నిర్వహించగా, ఈ ఏడాది నుంచి ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. మే 6 నుంచి ఈ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్లో జేఈఈ మెయిన్స్-2 పరీక్ష జరగనుంది. మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఎగ్జామ్ జరగనుంది. వెంట వెంటనే పరీక్షలుండటంతో ఎప్‌సెట్‌కు ఆన్‌లైన్ స్లాట్లు దొరకని పరిస్థితి నెలకొన్నది. దీంతో సందిగ్ధత కొనసాగుతున్నది. ఎప్‌సెట్ సహా ఇతర పరీక్షల్లో స్థానికతపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటూ తేల్చలేదు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన పదేండ్ల గడువు పూర్తికావడంతో ఇప్పుడు కొత్తగా స్థానికతను నిర్ధారించాల్సి ఉంది. ఇది తేలితేనే ఎప్‌సెట్ నోటిఫికేషన్, షెడ్యూల్స్‌ను విడుదల చేయాల్సి ఉంటుంది. ఇందుకు కొంత సమయం పట్టే అవకాశముంది.

ప్రాథమిక ‘కీ’పై అభ్యంతరాలకు ఫీజు

- అభ్యంతరం సరైనదని తేలితే ఫీజు వాపస్
- ఇప్పటికే నీట్, జేఈఈలో ఫీజులు అమలు
- అన్ని ప్రవేశ పరీక్షల్లోనూ ప్రవేశానికి సన్నాహాలు

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ) : ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాల పరీక్షల ప్రాథమిక ‘కీ’ అభ్యంతరాలపై ఇకనుంచి ఫీజులు వసూలు చేస్తారు. అయితే ఇది పూర్తిగా రీఫండబుల్ ఫీజు. ఒక ప్రశ్నపై అభ్యంతరం వ్యక్తంచేసిన పక్షంలో ప్రాథమిక కీలో వెల్లడించిన ఆన్సర్ తప్పు అని తేలితే విద్యార్థి చెల్లించిన ఫీజు మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తారు. ఆన్సర్‌లో మార్పులేకపోతే మాత్రం ఫీజు వాపస్ ఇవ్వరు. 2025-26లో నిర్వహించే పలు ప్రవేశ పరీక్షలు(సెట్) కన్వీనర్ల సమావేశాన్ని మంగళవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలిలో నిర్వహించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సహా పలు సెట్ల కన్వీనర్లు హాజరయ్యారు. పలువురు ప్రాథమిక కీపై అభ్యంతరాలకు ఫీజు వసూలు చేయాలని ప్రతిపాదించారు. ఇందుకు ఉన్నత విద్యామండలి ఆమోద ముద్రవేయాల్సి ఉంది. ఈ విధానం ఇప్పటికే జేఈఈ, నీట్‌లో అమలవుతున్నది. ఒక్కో ప్రశ్నపై అభ్యంతరాలకు రూ. 200 ఫీజుగా తీసుకుంటున్నారు. ఈ ఫీజు నాన్ రీఫండబుల్. ఎప్‌సెట్ సహా పలు ప్రవేశ పరీక్షల ప్రాథమిక ‘కీ’లపై భారీగా అభ్యంతరాలొస్తున్నాయి. కొన్ని కాలేజీలు కావాలనే విద్యార్థుల చేత భారీగా అభ్యంతరాలు నమోదు చేయిస్తున్నట్టుగా తేలింది. అందుకే అభ్యంతరాలు వ్యక్తంచేసేందుకు ఫీజు పెడితే, విద్యార్థులు కొంత ఆలోచించే అవకాశముంటుందని, అభ్యంతరాలు తగ్గుతాయని అధికారులు అంచనావేస్తున్నారు.

ఎద్దుమైలారంలో 21 శునకాల హత్య?

- 11 కుక్కలను కాపాడిన సిటిజన్ ఫర్ యానిమల్ సంస్థ ప్రతినిధులు

సంగారెడ్డి, జనవరి 7(నమస్తే తెలంగాణ) : వీధి కుక్కల బెడద తొలగించుకోవాలని గుర్తు తెలియని వ్యక్తులు 32 కుక్కల మూతులకు, కాళ్లకు బైడింగ్ వైర్లు చుట్టి సంగారెడ్డి జిల్లా కంది మండలం ఎద్దుమైలారంలోని ఓ బ్రిడ్జి కింద పారవేశారు. ఈ ఘటనలో 21 కుక్కలు మృతి చెందగా 11 కుక్కలను సిటిజన్ ఫర్ యానిమల్ సంస్థ రక్షించింది. ఇంద్రకరణ్ ఎస్‌ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం .. ఎద్దుమైలారం సమీపంలోని రోడ్డు కమ్ బ్రిడ్జి కింద 32 కుక్కలను గుర్తు తెలియనివ్యక్తులు పడేశారు. 21 కుక్కలు మృతి చెందాయి. బతికి ఉన్న కుక్కలు అరుస్తుండటంతో బ్రిడ్జి పైనుంచి వెళ్లిన వాహనదారుల్లో ఒకరు గుర్తించి సిటిజన్స్ ఫర్ యానిమిల్స్ సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 11 కుక్కలను ఆ సంస్థ ప్రతినిధులు కాపాడి నాగోల్‌లోని షెల్టర్‌కు తరలించారు. పశుసంవర్ధక శాఖ వైద్యులు సోమవారం పోలీసుల సమక్షంలో కుక్కలకు పోస్టుమార్టం చేశారు. కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్టు ఎస్‌ఐ చెప్పారు.



MYTHRI విమల్ ఎ/సి - బాలానగర్
MYTHRI మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
MYTHRI జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్

దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
SVC శ్రీలక్ష్మీ ఎ/సి - కర్మన్‌ఘాట్
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శాంతి 70 - నారాయణగూడ
భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి
తాక్బ్యారి - ఇ.సి.ఐ.ఎల్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ
సాయిరామ్ - మల్కాజ్‌గిరి
అలంకార్ - లంగర్‌హౌస్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
సంపూర్ణ - వనస్థలిపురం
రంగ ఎ/సి - జీడిమెట్ల
నర్తకి ఎ/సి - అల్వాల్
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం
సాయిరంగ - మియాపూర్
విజేత ఎ/సి - బోరబండ
రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్
BR హైటెక్ - మాదాపూర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
తారకరామ ఎ/సి - కాచిగూడ
ఆరాధన ఎ/సి - తార్నాక
పెన్వేషన్ - ఖైరతాబాద్
స్వప్న 35 - కాటేదాన్
సాయిపూజ - సూరారం
గణేష్ ఎ/సి - శంషాబాద్
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ఎం.జె.ఆర్ - నారపల్లి
ఎఎఎ - అమీర్‌పేట్
AMB ఎఎంబి - గచ్చిబౌలి
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN శివగంగ ఎ/సి - గడ్డిన్నారం
షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
ఎంక్యూబ్ - అత్తాపూర్
ఏషియన్‌రాధిక - కాప్రా
సినీప్లానెట్ - కొంపల్లి
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
జెపి ఎ/సి - చందానగర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP